క్లుప్తంగా

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, నాయకులు

సూర్యాపేటటౌన్ : సూర్యాపేట పట్టణ పద్మశాలీ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆదివారం హైదరాబాద్‌లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పద్మశాలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మురళి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మిట్టకోల సతీష్, ఏలే ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి వెంకటేశ్వర్లు, కార్యదర్శి మిట్టకోల మధు, రవి, ఉమాకాంత్, కడారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రజక సంఘం కమిటీ ఎన్నిక



ఎన్నికైన కమిటీ సభ్యులు

తిరుమలగిరి : తిరుమలగిరి మున్సిపాలిటీ రజక సంఘం కమిటీని ఆ సంఘం నాయకులు ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గుడిమామిడి సోమయ్య, ఉపాధ్యక్షుడిగా ఆమనగంటి సత్యం, ప్రధాన కార్యదర్శిగా పులిమామిడి భిక్షం, కోశాధికారిగా పరశురామ్, గౌరవ అధ్యక్షుడిగా మల్లయ్య, సలహాదారుడిగా యాకయ్య ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికైన కమిటీ సభ్యులను పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

ఎస్సారెస్పీ కాలువకు మరమ్మతు



కాలువ పనులను చేయిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి

అర్వపల్లి : అర్వపల్లి నుంచి కొమ్మాల, కోడూరు గ్రామాలకు వెళ్లే 10ఎల్ కాలువ కంపచెట్లతో నిండి మట్టితోపూడి గోదావరి జలాల ప్రవాహం నిలిచిపోవడంతో రైతుల వినతి మేరకు ఎమ్మెల్యే మందుల సామేల్ ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా కాలువ మరమ్మతు పనులు చేస్తున్నారు. జాజిరెడ్డిగూడెం పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి జేసీబీతో కాలువను మరమ్మతు చేయిస్తూ నీళ్ల సాఫీగా వెళ్లేలా పనులు జరిపిస్తున్నారు. ఈ కాలువ మరమ్మతులు పూర్తయితే నాలుగైదు గ్రామాల రైతుల పంటలకు నీళ్లు అందనున్నాయి. పనులు చేయిస్తున్న ఎమ్మెల్యేకు సురేందర్‌రెడ్డి రైతుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

కళాశాల వార్షికోత్సవం



డ్యాన్స్ చేస్తున్న విద్యార్థులు

సూర్యాపేటటౌన్ : జిల్లా కేంద్రంలోని ప్రతిభా జూనియర్ కళాశాల 16వ వార్షికోత్సవాన్ని ఆదివారం జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ కె.వెంకట్‌రెడ్డి, ప్రిన్సిపాల్ సత్యంబాబు మాట్లాడారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. పరీక్షలు సమీపిస్తున్నందున బాగా చదివి ఉత్తమ ర్యాంకులు సాధించాలని చెప్పారు. జీవితంలో ఇంటర్మీడియట్ దశ చాలా కీలకమని, ఈ దశలోనే చదువులో రాణిస్తూ జీవితంలో స్థిరపడటానికి అవకాశం ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి రూ.65వేల విరాళం

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలోని మూసీనది ఏటి ఒడ్డున ఉన్న గంగాదేవి ఆలయ ఉత్సవాలకు సంబంధించి వివిధ అభివృద్ధి పనులు చేపట్టుటకుగాను జాజిరెడ్డిగూడెం ముదిరాజ్ సంఘం సభ్యులకు డీసీసీ ఉపాధ్యక్షుడు దరూరి యోగానందచారి ఆదివారం రూ. 65వేలు విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో మామిడి సత్యనారాయణ, చైర్మన్ మామిడి విజయ్‌కుమార్, కార్యదర్శి గీస ప్రవీణ్, బండారి నారాయణ, కాగితాల అంజయ్య, చింతల సైదులు, మామిడి అనిల్, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, శిగ నసీర్‌గౌడ్, కృష్ణమూర్తి, సోమయ్య, బింగి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



నిర్వాహకులతో దరూరి యోగానందచారి

8 నుంచి వార్షిక బ్రహ్మోత్సవాలు

- ముస్తాబవుతున్న అర్వపల్లిలోని శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి దేవాలయం
- ఈ నెల 25 వరకు జరగనున్న వేడుకలు



అర్వపల్లిలోని శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి ఆలయం

అర్వపల్లి : అర్వపల్లిలోని శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 8నుంచి ప్రారంభంకానున్నాయి. మొత్తం 18 రోజుల పాటు బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఈ నెల 25తో వేడుకలు ముగుస్తాయి. ఈ బ్రహ్మోత్సవాలకు రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు తరలిరానున్నారు. ఉత్సవాల సందర్భంగా ఏర్పాట్లు ముమ్మరం చేశారు. గత ఉత్సవాల మాదిరిగానే ఈసారి కూడా అంగరంగ వైభవంగా నిర్వహించడానికి ఉత్సవ కమిటీ, దేవాదాయశాఖ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజు సాంస్కృతిక కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

ఉత్సవాల వివరాలు ఇలా..

ఈ నెల 8న తొళక్కం, ద్రవిడ వేదపఠనంతో అధ్యయనోత్సవాలు ప్రారంభమవుతాయి. 9న అధ్యయనోత్సవం, 10న పరమపథోత్సవం, 11న ధ్వజారోహణ, 12న కల్యాణోత్సవం, 13న గురుపూజోత్సవం, 14న రథోత్సవం, 15న చక్రతీర్థం, 16న పాన్నోత్సవం, 17న హనుమంత సేవ, 18న హంసవాహన సేవ, 19న గజవాహన సేవ, 20న శేషవాహన సేవ, 21న దేవరాజవాహన సేవ, 22న పారువేట ఉత్సవం, 23న దొంగలదోపు, వసంతోత్సవం, 24న డోలోత్సవం నిర్వహించనున్నారు. 25న స్వామి ఉత్సవ మూర్తులను జాజిరెడ్డిగూడెం దేవాలయానికి తీసుకెళ్లడం జరుగుతుంది. దీంతో బ్రహ్మోత్సవాల ప్రక్రియ పూర్తి కానుంది. బ్రహ్మోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని యోగానంద లక్ష్మీనర్సింహస్వామి దేవాలయ ఈఓ వై. శ్రీనివాస్‌రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసమూర్తి కోరారు.

కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌ను వ్యతిరేకించాలి



తిరుమలగిరి : మాట్లాడుతున్న పేర్ల నాగయ్య

తిరుమలగిరి : కార్పొరేట్ అనుకూల కేంద్ర బడ్జెట్‌ను ప్రజలు వ్యతిరేకించాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ తుంగతుర్తి డివిజన్ కార్యదర్శి పేర్ల నాగయ్య అన్నారు. ఆదివారం తిరుమలగిరిలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కార్పొరేట్ శక్తులకు ఎన్నో తాయిలాలు ప్రవేశ పెట్టిన కేంద్రం పేదలను నట్టేట ముంచిందని అన్నారు. ఆదివాసీలకు, దళితులకు, మహిళల అభివృద్ధికి ఎలాంటి పథకాలు లేవన్నారు. విద్య, వైద్యానికి బడ్జెట్ కేటాయింపుల్లో న్యాయం జరగలేదని తెలిపారు. సమావేశంలో పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు కందుకూరి లింగయ్య, గోవుల వీరబాబు, రాజ్‌కుమార్, పాలబిందెల రాములు, నాగయ్య, అర్వపల్లి, బండి వెంకన్న పాల్గొన్నారు.

తెలంగాణలో తిరిగే నైతికహక్కు లేదు

అర్వపల్లి : కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో రాష్ట్రానికి నిధులు కేటాయించకపోవడం శోచనీయమని కాంగ్రెస్ నియోజకవర్గ నాయకుడు, మాజీ సర్పంచ్ జీడి వీరస్వామి అన్నారు. ఆదివారం అర్వపల్లిలో విలేకరులతో మాట్లాడారు. తెలంగాణకు నిధులు తీసుకురావడంలో బీజేపీ ఎంపీలు విఫలమైనందున వారికి ఇక్కడ తిరిగే నైతికహక్కు లేదని చెప్పారు. ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండి కూడా రాష్ట్రానికి నిధులు తేకపోవడం సిగ్గు చేటన్నారు. సమైక్యస్ఫూర్తికి, భారత రాజ్యాంగానికి విరుద్ధంగా పాలన సాగిస్తున్న ప్రధాని మోదీ రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రజల కోపాగ్నికి గురికాక తప్పదని హెచ్చరించారు. తెలంగాణ ప్రజలు బీజేపీకి గుణపాఠం చెప్పాలన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం

కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు డాక్టర్ బోయలపల్లి రేఖ అన్నారు. అర్వపల్లిలో ఆదివారం విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలపైన బీజేపీ ప్రభుత్వం పక్షపాత ధోరణి ప్రదర్శించిందని చెప్పారు. రాష్ట్రానికి సంబంధించిన ఏ ఒక్క ప్రాజెక్టుకు కూడా బడ్జెట్‌లో చోటు దక్కలేదని తెలిపారు. ప్రస్తుత బడ్జెట్ కేవలం బీజేపీ పాలిత రాష్ట్రాలు, ఎన్‌డీఏ భాగస్వామ్య రాష్ట్రాల కోసమే అన్నట్లుగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పలు ప్రాజెక్టులపై ప్రతిపాదనలు పంపినా ఎలాంటి ఫలితం లేదని చెప్పారు. బడ్జెట్ ప్రసంగంలో తెలంగాణ పేరే ఊసెత్తకపోవడం శోచనీయమన్నారు. రాష్ట్రం నుంచి 8 మంది బీజేపీ ఎంపీలు ఉన్నా తెలంగాణకు బడ్జెట్ కేటాయించకపోవడం వారి అసమర్థతకు నిదర్శనమని పేర్కొన్నారు.

విలీన సభను విజయవంతం చేయాలి



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

ఆత్మకూర్ (ఎస్) : అరుణోదయ సాంస్కృతిక సమైక్య విలీన సభను ఈ నెల 5వ తేదీన సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తిరుమల గ్రాండ్‌లో నిర్వహిస్తున్నట్లు అరుణోదయ సాంస్కృతిక సమైక్య జిల్లా కమిటీ సభ్యుడు సామ నర్సిరెడ్డి తెలిపారు. ఆదివారం పాత సూర్యాపేటలో అరుణోదయ విలీన సభ కరపత్రాలను గ్రామస్తులతో కలిసి ఆవిష్కరించారు. ఈ విలీన సభకు ప్రొఫెసర్ కాశీం హాజరుకానున్నారని తెలిపారు. కార్యక్రమంలో సూరారపు మమత, మరియమ్మ, ఎల్లమ్మ, మంగమ్మ, చెరుకుపల్లి రేణుక, ఎడవల్లి యశోద, జ్యోతి, అనిల్, మంగయ్య తదితరులు పాల్గొన్నారు.

నాగారం : జిల్లా కేంద్రంలో ఈ నెల 5న జరిగే రాష్ట్ర అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య విలీనసభను జయప్రదం చేయాలని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర నాయకుడు తడకమల్ల సంజీవ కోరారు. ఆదివారం మండల కేంద్రంలో విలీన సభ కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. నిజమైన సాంస్కృతిని ప్రజలకు అందించడంలో అగ్రభాగాన ఉండి.. ప్రజా పోరాటాల్లో తమ ఆట పాటను ప్రదర్శిస్తోందని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య అని అన్నారు. ప్రజల హక్కులను తెలియజేస్తూ పాట పరవశిస్తున్న సందర్భంలో రాజ్యం కక్షగట్టి ఆటపాటకు సంకెళ్లు వేసిన జైలు గోడలను బ్రద్దలు కొట్టుకొని వచ్చి దోపిడీ వ్యవస్థపై అధికార స్వరమై, గానమై, ప్రజలను చైతన్య పరిచిందే అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య అని కొనియాడారు. దోపిడీ వ్యవస్థను రూపుమాపుటకు చేసే పోరాటంలో అరుణోదయ సంస్థ అగ్రభాగాన ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శంకర్, బి.జానీ, వై.సోమయ్య, ఎం.వెంకటేష్, బుర్ర ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య విలీన సభను విజయవంతం చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య కోరారు. ఆదివారం నూతనకల్ మండల కేంద్రంలో విలీన సభ కరపత్రాలు ఆవిష్కరించి మాట్లాడారు. 2013లో చీలిపోయిన అరుణోదయ సాంస్కృతిక సంఘాలు తిరిగి అరుణోదయ సాంస్కృతిక సమాఖ్యలో చేరుతున్న సందర్భంగా ఏర్పాటు చేస్తున్న విలీన సభకు కళాకారులు, కవులు, మేధావులు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గడ్డం శ్రీనివాస్, పాల్వాయి బుచ్చయ్య, మున్నా నాగమల్లు, శ్రీధర్, కూసు వెంకన్న పాల్గొన్నారు.



నాగారంలో..



నూతనకల్‌లో..

కుల హత్యలు సరికాదు

సూర్యాపేటటౌన్ : కుల అహంకార హత్యలు సరికాదని సూర్యాపేట సామాజిక అధ్యయన వేదిక కన్వీనర్, ప్రముఖ న్యాయవాది ఎల్.భద్రయ్య అన్నారు. జిల్లా కేంద్రంలో ఆదివారం జరిగిన సూర్యాపేట సామాజిక అధ్యయన వేదిక సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వాలు విలువలతో కూడిన విద్యను అందించి, అణగారిన కులాలను ఆర్థికంగా అభివృద్ధి చేసినప్పుడు మాత్రమే ఈ కుల అహంకార హత్యలు ఆగిపోతాయన్నారు. యువత జీవనోపాధి కోసం మార్గాలు అన్వేషించాలి తప్ప ఈజీ మనీ కోసం రౌడీ షీటర్‌ల అవతారం ఎత్తడం మానుకోవాలన్నారు. ఈ సమావేశంలో వేదిక కో కన్వీనర్, సామాజిక కార్యకర్త రేపాక లింగయ్య, ప్రముఖ న్యాయవాదులు కుంట్ల ధర్మార్జున్, ఏడిండ్ల అశోక్, వేదిక సభ్యులు షేక్ కరీం, నారబోయిన వెంకట్ యాదవ్, అంగోత్ రాంసింగ్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఆరుగురికి గాయాలు



కంటైనర్ లారీని వెనుక నుంచి ఢీకొట్టిన వాహనం

సూర్యాపేటటౌన్ : కంటైనర్ లారీని తుఫాన్ వాహనం వెనుక నుంచి ఢీకొట్టడంతో ఆరుగురికి గాయాలయ్యాయి. ఈ సంఘటన సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఆదివారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. విజయవాడ నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న కంటైనర్ లారీని మఠంపల్లి నుంచి హైదరాబాద్ వైపు పది మంది ప్రయాణికులతో వెళ్తున్న తుఫాన్ వాహనం కొత్త బస్టాండ్ ఎదురుగా గల ఫ్లై ఓవర్ వద్ద వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆరుగురు ప్రయాణికులకు గాయాలు కాగా ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. ఈ ఘటనపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని పట్టణ పోలీసులు తెలిపారు.

‘లక్ష డప్పులు, వేల గొంతులు’ సభ పోస్టర్ ఆవిష్కరణ



భానుపురి : పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు



ఆత్మకూరులో..



నూతనకల్‌లో..

భానుపురి : మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను వెంటనే అమలు చేయాలని కోరుతూ ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో చేపట్టే లక్ష డప్పులు వేల గొంతులు కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ తరలిరావాలని ఎమ్మార్పీఎస్ నాయకులు చింతలపాటి చినశ్రీరాములు, యాతాకుల రాజన్న, చింత వినయ్ అన్నారు. ఆదివారం స్థానిక జగ్జీవన్ భవన్‌లో నిర్వహించిన సమావేశంలో పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, మహాజన సోషలిస్టు పార్టీ నాయకులు ఎర్ర వీరస్వామి, బొజ్జ సైదులు, పిడమర్తి నాగేశ్వరి, వల్దాసు సౌమ్యజాని, గంట భిక్షపతి, మేడి కృష్ణ, తాటిపాముల నవీన్, కొంగల సతీష్, కొండేటి గోపి, గ్యార కనకయ్య, వెంకన్న, బొడ్డు విజయ్‌కుమార్, లింగస్వామి, భార్గవ్, చెరుకుపల్లి సతీష్ పాల్గొన్నారు.

అర్వపల్లి : హైదరాబాద్‌లో 7న జరిగే లక్ష డప్పులు-వెయ్యి గొంతుకల మహా సంగ్రామసభ విజయవంతానికి ఆదివారం అర్వపల్లిలో ఎమ్మార్పీఎస్ కళాబృందం ఆధ్వర్యంలో డప్పులతో ప్రదర్శన ఇచ్చారు. కార్యక్రమంలో కళాబృందం మండల అధ్యక్ష, కార్యదర్శులు కొంగరి సంజీవ, చెరుకు అల్లయ్య, మచ్చ నర్సయ్య, పూలే, అంబేద్కర్ ఆశయ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఈదురు వీరపాపయ్య, నాగార్జున, ఇటుకాల సాయిలు, విజయ్, ఉపేందర్, సూరారపు రవి, వి. వెంకన్న, మచ్చ సైదులు, బి. మల్లయ్య, మహేష్ పాల్గొన్నారు.

ఆత్మకూరు (ఎస్) : హైదరాబాద్‌లో ఫిబ్రవరి 7న నిర్వహించే లక్ష డప్పులు, వేల గొంతుల కార్యక్రమానికి మండలం నుంచి మాదిగలు, ఉప కులాల ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మేడి కృష్ణ కోరారు. ఆదివారం మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రచార పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు గంగరాజు, మిర్యాల చిన్ని, ఉమేష్, కార్తీక్, వెంకటేష్, రమేష్, కిరణ్, యాదయ్య, మహేష్, మధు, నాగరాజు, అంజి పాల్గొన్నారు.

నూతనకల్ : ఈ నెల 7న హైదరాబాద్‌లో నిర్వహించే లక్షడప్పులు, వెయ్యి గొంతుల సభ పోస్టర్లను ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నూతనకల్ మండల కేంద్రంలో ఆదివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాల్వాయి పరశురాములు, గంగాధరి లక్ష్మణ్, గంటా రవి, మాదాసు దయాకర్, నకిరేకంటి మనోజ్, నవిలె యశోద, ఇరుగు ముత్తయ్య, పాల్వాయి నాగరాజు, కిరణ్, శ్రీకాంత్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

యుద్ధభేరీ సభకు తరలిన బీసీలు

నూతనకల్ : వరంగల్‌లో నిర్వహిస్తున్న బీసీ యుద్ధ భేరీ సభకు మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి ఆదివారం బీసీలు భారీగా తరలివెళ్లారు. తరలిన వారిలో బీసీ సంఘం నాయకులు ఎలిమినేటి కృష్ణప్రశాంత్, దరిపెల్లి వీరన్న, పసుల అశోక్ యాదవ్, చిత్తలూరి నారాయణ, బంటు బద్రి, బొడ్డుపల్లి అంజయ్య, జటంగి గణేష్, దేవరకొండ సాయి తదితరులు ఉన్నారు.

అర్వపల్లి : వరంగల్‌లో జరిగే బీసీల రాజకీయ యుద్ధ భేరీ సభకు ఆదివారం మండలంలోని వివిధ గ్రామాల నుంచి బీసీ సంఘం నాయకులు తరలివెళ్లారు. బీసీ రాజ్యాధికార సాధన కోసం బీసీలు పార్టీలకు అతీతంగా ఏకం కావాలని ఈ సందర్భంగా పలువురు కోరారు.

పిచ్చిరెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలి



గుంటకండ్ల పిచ్చిరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

నాగారం : తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, నాగారం గ్రామ తొలి సర్పంచ్ గుంటకండ్ల పిచ్చిరెడ్డి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం గుంటకండ్ల పిచ్చిరెడ్డి జయంతి సందర్భంగా మండల పరిధిలోని నాగారంబంగ్లాలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. పేద, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పిచ్చిరెడ్డి ఎనలేని కృషి చేశారని కొనియాడారు. అనంతరం పేదలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్, సీపీఐ నాయకులు ఎల్లెంల యాదగిరి, బూర వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ గుగులోతు రాజారాం, జంపాల మల్లయ్య, పాల్వాయి పున్నయ్య, ఎస్‌డీ ఫయాజ్, పోరెల్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సౌరహోమం, ప్రత్యేక పూజలు



సూర్యక్షేత్రంలో పూజలు చేస్తున్న భక్తులు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండలం తిమ్మాపురంలోని అఖండజ్యోతి స్వరూప సూర్యనారాయణస్వామి క్షేత్రంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున ఉషాపద్మిని ఛాయసమేత సూర్యనారాయణస్వామిని ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు జరిపారు. ఆ తర్వాత యజ్ఞశాలలో మహాసౌరహోమం నిర్వహించారు. అలాగే క్షేత్ర ఆవరణలోని కార్యసిద్ధి వీరహనుమాన్, శ్రీరామకోటి స్థూపాలను భక్తులు దర్శించుకున్నారు. మధ్యాహ్నం అన్నప్రసాద సత్రంలో ఆదిత్య సేవా కేంద్రం ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. కాగా వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో క్షేత్ర వ్యవస్థాపకుడు, సౌర ఆరాధకుడు జనార్దన్‌స్వామి, గణపురం నరేష్, కర్నాటి నాగేశ్వర్‌రావు, ఇంద్రారెడ్డి, అర్చకులు భీం పాండే, శ్రీరాంపాండే, అంకిత్‌పాండే పాల్గొన్నారు.

నీటి సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు



ఆత్మకూరులో ట్యాంకును పరిశీలిస్తున్న అధికారి

ఆత్మకూర్ (ఎస్) : రానున్న వేసవిలో నీటి సరఫరాకు ఎలాంటి అంతరాయం లేకుండా ఉండేందుకుగాను 10 రోజులపాటు గ్రామాల్లో ప్రత్యేక పరిశీలన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రవికుమార్ తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 1వ తేదీ నుంచి 12వ తేదీ వరకు జరిగే నీటి సరఫరా పరిశీలన కార్యక్రమాల్లో నీటి సరఫరా అనుబంధ శాల ఏఈలు, ఎంపీడీఓలు, ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొంటారని తెలిపారు. గ్రామాల్లో నీటి సరఫరాలో అంతరాయం ఉన్నట్లయితే ప్రత్యేక పరిశీలన కార్యక్రమాల్లో పాల్గొన్న అధికారుల దృష్టికి గ్రామస్తులు తీసుకురావాలని చెప్పారు.

సహాయ కార్యదర్శిగా గిరి

తుంగతుర్తి : మండల కేంద్రానికి చెందిన ఎనగందుల గిరి చేనేత ఐక్య వేదిక జిల్లా సహాయ కార్యదర్శిగా నియమితులయ్యారు. ఆదివారం సూర్యాపేటలో జరిగిన సంఘం సమావేశంలో నియామకపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా గిరి మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీరమోహన్, అప్పం శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షులు, సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఎస్సీల వర్గీకరణ న్యాయబద్ధమైనది



సమావేశంలో అభివాదం చేస్తున్న నాయకులు

మద్దిరాల : ఎస్సీల ఏబీసీడీ వర్గీకరణ న్యాయబద్ధమైనదని ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ కందుకూరి సోమన్న అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సన్నాహక సమావేశం, ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కందుకూరి సోమన్న మాట్లాడారు. ఈ నెల 7న హైదరాబాద్‌లో నిర్వహించే లక్ష డప్పులు, వేల గొంతుల మహాసంగ్రామ సభలో నాయకులు, దళితులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా వైస్ ప్రెసిడెంట్, నియోజకవర్గ ఇన్‌చార్జ్ పాల్వాయి బాలయ్య, నాయకులు కందుకూరి శ్రీను, బోడ సునీల్, సుంచు లక్ష్మణ్, ఉపేందర్, కొమ్ము అంజయ్య, రాంపాక సత్తయ్య, విజయ్, గోల్కొండ మల్లేష్, మట్టిపెల్లి మల్లేష్, కోడిశాల లింగయ్య, అబ్బయ్య, సుంచు వెంకన్న, నవిలా మల్సూర్, గంగాధరి లక్ష్మణ్, గంట రవిశంకర్, పుల్లూరి వంశీ, తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

ఆత్మకూర్ (ఎస్) : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 2003- 2004 సంవత్సరం పదోతరగతి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పందిరి మాధవరెడ్డి, గిలకత్తుల ఎల్లా గౌడ్, గిలకత్తుల ప్రవీణ్ గౌడ్, రాచమల్ల శ్రీకాంత్, రవి, ప్రభాకర్, రఫీ, కిరణ్, ఉపేందర్, శ్రీకాంత్, లక్ష్మీకాంత్, నాగార్జున, సుధాకర్, చంద్రశేఖర్, కృష్ణ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల విజ్ఞానయాత్ర



విజ్ఞాన విహారయాత్రలో ఉపాధ్యాయులతో విద్యార్థులు

అర్వపల్లి : పీఎంశ్రీ పథకంలో భాగంగా అర్వపల్లిలోని జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు ఆదివారం విజ్ఞాన విహారయాత్రకు వెళ్లారు. సుమారు 260 మంది విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి హైదరాబాద్‌లోని జూపార్క్, బిర్లా సైన్స్ మ్యూజియంను సందర్శించారు. ఖగోళశాస్త్రం, పురాతన, ఆధునిక, సాంకేతిక శాస్త్రాలకు సంబంధించిన అనేక విషయాలను ఉపాధ్యాయులు ప్రత్యక్షంగా పిల్లలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఎం. విజయలక్ష్మి, ఉపాధ్యాయులు వి. శ్రీదేవి, వి. మధుకర్, బి. విమలమ్మ, ప్రసన్నకుమారి, రమేష్‌కుమార్, స్వర్ణలత, శ్రీరాములు, శోభారాణి, అంజలి, సునంద, అయోధ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

తిరుమలగిరి : వెలిశాల గ్రామానికి చెందిన దేవరి లచ్చమ్మ ఇటీవల అనారోగ్యానికి గురై మృతి చెందారు. మృతురాలి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు కుంభం సతీష్ గౌడ్ రూ.5000 ఆర్థికసాయం, 50 కేజీల బియ్యాన్ని సహాయంగా అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎల్గంల యాకయ్య, ఎం.వెంకన్న, మొగిలి రవి, రమేష్ గౌడ్, యాకూబ్‌పాషా, ఆకుల రమేష్, యాకయ్య, సందీప్, నర్సింహ, కృష్ణ గౌడ్, మహేష్, వెంకటేష్, సోమయ్య, చంద్రయ్య పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి స్నేహితుల సాయం



ఆర్థికసాయం అందజేస్తున్న స్నేహితులు

తుంగతుర్తి : తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన షేక్.జరీనా భర్త కిడ్నీ సమస్యతో బాధ పడుతుండగా జరీనా 10వ తరగతి 2003-04 బ్యాచ్‌కు చెందిన స్నేహితులు విషయం తెలుసుకొని ఆమె కుటుంబానికి అండగా నిలిచారు. ఈ సందర్భంగా స్నేహితులందరూ కలిసి ఆదివారం జరీనా భర్తను పరామర్శించి, రూ.21,000 ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో సుభద్ర, అంబేడ్కర్, బొజ్జ గిరి, జానీపాష, యాకూబ్, గణేష్ పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమానికి కృషి



హామీ పత్రాన్ని అందజేస్తున్న సత్యనారాయణ

తుంగతుర్తి : కార్మికుల సంక్షేమానికి భారత రాష్ట్ర సమితి ట్రేడ్ యూనియన్ కృషి చేస్తోందని ఆ సంఘం నియోజకవర్గ ఇన్‌చార్జ్ గౌడిచర్ల సత్యనారాయణ గౌడ్ అన్నారు. మండల కేంద్రానికి చెందిన వీరబోయిన శ్రీనివాస్, వెంపటి గ్రామానికి చెందిన రామణబోయిన భిక్షం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా ఆదివారం బాధిత కుటుంబాలను ఆయన పరామర్శించారు. తెలంగాణ కార్మిక సంక్షేమ బీమాను అందజేస్తామని బాధిత కుటుంబాలకు హామీ పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గడ్డం సోమేష్, కూరపాటి సోమేష్, రాజేష్, తోడేటి వెంకన్న, సతీష్ కుమార్, గడ్డం ఉమా పాల్గొన్నారు.